# ప్రజల సమస్యలను ప్రచురించడంలో అగ్నిధార ముందుంటుంది





**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు.**

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ గండిడ్:**

మహమ్మదాబాద్ మండలం నంచర్లలో అగ్నిధార నూతన క్యాలెండర్ 2026 మాజీ ఎమ్మెల్యే ప్రజల మధ్య కోలాహాలను ఆవిష్కరించారు. అగ్నిధార పత్రిక ప్రజల సమస్యల ప్రస్తావించి ప్రచురించడంలో ముందుంటుందని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అన్నారు. శనివారం మహమ్మదాబాద్ మండలంనంచర్ల గ్రామ సర్పంచ్ గాయత్రి దేవి నివాసంలో అగ్నిధార క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో పత్రికలు ఎంతో పనిచేస్తాయని అందులో అగ్నిధార పత్రిక ప్రజల సమస్యల పట్ల నిక్కచ్చిగా ప్రచూరిస్తుందని అన్నారు. అలాగే జర్నలిస్టులు ప్రజల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు వార్తలు ప్రచురించి ప్రజల సమస్యలు తీర్చే విధంగా పనిచేయాలని ప్రజల సమస్యలు ప్రభుత్వానికి అధికారులకు తెలిసే విధంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, మండల్ బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్, పెంట్యా నాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు, వెంకట్ రామ్ రెడ్డి, రాజేశ్వర్ కుమార్, రాఘవేందర్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, బిజెపి జిల్లా కౌన్సిలర్ నెంబర్ కురువ కృష్ణ, మహ్మదాబాద్ మండల్ అధ్యక్షుడు మూస నరసింహులు, వైస్ ప్రెసిడెంట్ జయ వర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ నవీన్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, తిరుమల్ రెడ్డి,రాజ్ కుమార్, సాయి రెడ్డి, ఉపసర్పంచ్ సుమిత్ర లక్ష్మణ్, వార్డ్ నెంబర్స్ చిన్నారెడ్డి, మాధవులు, శ్రీను, నర్సింలు, విలేజ్ పార్టీ ప్రెసిడెంట్ జి కిష్టయ్య, జనరల్ సెక్రెటరీ డాక్టర్ శ్రీనివాస్, వెంకట్ రాములు స్వామి, జి లక్ష్మణ్, సుధీర్, నరేష్ కుమార్ నరేష్ కుమార్, కన్నా, కొత్త హరి, రాజు గౌడ్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎఫ్‌సీఎల్ ఉద్యోగ బాధితులకు పూర్తి పరిహారం చెల్లించాలి

**: తోకల రమేష్**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):**



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్ఎఫ్‌సీఎల్ ఉద్యోగ బాధితుల సమస్యకు ఇప్పటికీ పూర్తిస్థాయి న్యాయం జరగలేదని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పెద్దపల్లి విభాగ కార్యదర్శి తోకల రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన పలు డిమాండ్లు చేశారు. ఉద్యోగ బాధితులకు న్యాయం చేస్తామని ఏర్పాటు చేసిన అఖిలపక్ష కమిటీ కూడా పూర్తిస్థాయిలో బాధ్యత నిర్వర్తించలేదని విమర్శించారు. కేవలం 45 శాతం డబ్బులు మాత్రమే తిరిగి ఇప్పించేలా చర్యలు తీసుకోవడం సరిపోదన్నారు. బాధితుల సొమ్ముతో గోదావరి నది ఒడ్డున కొనుగోలు చేసిన భూమిని విక్రయించి పూర్తి నష్టపరిహారం చెల్లిస్తామని అప్పట్లో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఆ భూమిని గోదావరి జిల్లాకు చెందిన ఒక సహకార సంఘానికి విక్రయించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో, ఆ విక్రయ డబ్బులు ఆర్ఎఫ్‌సీఎల్ బాధితులకే చెందేలా అఖిలపక్షం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ జోక్యం చేసుకొని బాధితులకు పూర్తి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్ఎఫ్‌సీఎల్ బాధితులు ఇప్పటివరకు ఇచ్చిన మొత్తంతో సంతృప్తి చెందకుండా, తమ పూర్తి డబ్బులు వచ్చేవరకు పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అవసరమైతే ఆ స్థలంలో కుటుంబాలతో సహా ఉండేలా ఉద్యమాన్ని కొనసాగించాలని సూచించారు. బాధితుల సొమ్ముతో ఆస్తులు కొనుగోలు చేసి, వాటిని విక్రయించి ఇతర అవసరాలకు వినియోగించుకుంటున్న దళారుల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. న్యాయబద్ధంగా బాధితుల సొమ్ముతో కొనుగోలు చేసిన ఆస్తుల విక్రయ రుసుము మొత్తం వారికి పరిహారంగా చెల్లించే వరకు తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తోకల రమేష్ స్పష్టం చేశారు.

## సమాజంలో కుల మతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉండాలి




**జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ & విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో కులమతాలకు అతీతంగా కలిసి ఉంటేనే పౌరహక్కులను సమానంగా అందరూ అనుభవిస్తారని జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ సభ్యులు జిల్లెల్ల రాములు, కల్వకుర్తి డిప్యూటీ ఎమ్మార్వో రాఘవేందర్ లు అన్నారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లెల్ల గ్రామంలో సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవిగౌడ్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ ఈ జిల్లెల్ల రాములు మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షను రూపు మాపేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. దళితులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు తోటి వారు సహకరిం చాలన్నారు. అన్ని గ్రామాల్లో పౌరహక్కుల దినోత్సవాన్ని జరుపుకొని ప్రజల్లో చైతన్యం తేవాలని అధికారులు, ప్రజాప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ ఎముక రవి, గిర్ధావర్ రోహిత్ రెడ్డి,వార్డ్ సభ్యులు గుమ్మకొండ నాగమణి మహేందర్, తాడేం మౌనిక మల్లయ్య, డొక్కు చెన్నమ్మ జంగయ్య,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముచ్చర్ల శ్రీకాంత్ రెడ్డి, దేవాలయ వైస్ చైర్మన్ వీరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ గుమ్మకొండ బాల్ జంగయ్య, ఇందిరమ్మ కమిటీ మెంబర్ నాప మల్లయ్య, ఎ ఈ ఓ ప్రసన్న, జి పి ఓ కరుణాకర్ నాయకులు గుమ్మకొండ భూపాల్, తోటపల్లి కృష్ణ, పెరుమాళ్ళ శ్రీశైలం,రామకృష్ణ రెడ్డి, ఎముక మహేష్, మొక్తాల బాల్ జంగయ్య, డీలర్ గుమ్మకొండ రాములు, గుమ్మకొండ వెంకటయ్య, డొక్కు రమేష్, కుమ్మరి శ్రీరాములు, గుమ్మకొండ ఆనంద్, గుమ్మకొండ తేజ, మొక్తాల పవన్ కుమార్, గుమ్మ కొండ నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ యుద్ధనౌక గద్దర్ జయంతి ఘనంగా నిర్వహించిన గండీడ్ సర్పంచ్ భగవంతు రెడ్డి



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/ గండీడ్:**

ఈరోజు మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలో ప్రముఖ యుద్ధనౌక గద్దర్ జయంతిలి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ర్యాగారి భగవంతు రెడ్డి, మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపిటిసి ఎం.ఆశన్న, ఉమ్మడి గండీడ్ మండల సొసైటీ చైర్మన్ గీరమోని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగారి శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డిపల్లి మాజీ ఎంపిటిసి కుందేటి కిష్టయ్య,ఉపాధ్యాయులు సల్కర్ పేట్ రమేష్,ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కామి వెంకట్ రాములు, మండలం అంబేద్కర్ సంఘ అధ్యక్షులు హాస్నాబాద్ వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి రంగారెడ్డిపల్లి జె.వివేకానంద్, పగిడ్యాల్ చెంచు ఆంజిలయ్య రిపోర్టర్, గండీడ్ గ్రామ వార్డ్ నెంబర్ హస్నాబాద్ చంద్రయ్య, వేపూరి నర్సింలు,బాబ్రీ,లి సల్కర్ పేట్ చిన్నయ్య, మహిపాల్, కొప్పుల మాసయ్య, అడివయ్య, చెన్నప్ప ,తదితరులు పాల్గొన్నారు.

## గ్లెండేల్ స్కూల్ వార్షిక సాంస్కృతిక కార్యక్రమానికి ఎంపీ వంశీ కృష్ణ గడ్డం హాజరు





**అగ్నిధార న్యూస్,( రామగుండం):**

పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ ఎంపీ జి. వంశీ కృష్ణ గడ్డం సన్ సిటీ క్యాంపస్‌లోని గ్లెండేల్ స్కూల్‌లో నిర్వహించిన వార్షిక సాంస్కృతిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. “కాలిడోస్కోప్ ఆఫ్ లీడర్‌షిప్” అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు నాయకత్వ విలువలు, సృజనాత్మకత, జట్టుస్ఫూర్తిని ప్రతిబింబించే వివిధ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇటువంటి వేదికలు దోహదపడతాయని తెలిపారు. చదువుతో పాటు నాయకత్వ లక్షణాలు, వ్యక్తిత్వ వికాసం కూడా సమానంగా అవసరమన్నారు. సమగ్ర విద్యాభివృద్ధి దిశగా గ్లెండేల్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని మతాలకు సమన ప్రాధాన్యత



**దర్గాలో పూజలు చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

మాడ్గుల మండల పరిధిలోని ఆర్కపల్లి, చంద్రాయన్ పల్లి గ్రామాలలో నిర్వహించిన ఉర్సు గంధం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ని యువతలో క్రీడా స్ఫూర్తిని నింపారు. అనంతరం ఆర్కపల్లి గ్రామంలో శంకర నేత్రాలయం ద్వారా ఎన్ఆర్ ఐ డాక్టర్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించి ఆయన సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయి రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు భాగ్యలక్ష్మి, రాధ, ఏఎంసి డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్, నాయకులు సూదిని కొండల్ రెడ్డి, ఓం ప్రకాష్ రెడ్డి, లక్యా నాయక్, బాలు నాయక్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుని పరామర్శించిన సీనియర్ జర్నలిస్టులులి



**అగ్నిధార న్యూస్ కమన్పూర్**

కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామంలో జర్నలిస్ట్ బండ సాయి శంకర్ ను శనివారం సీనియర్ జర్నలిస్టులో పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో సాయి శంకర్ తీవ్రంగా గాయపడ్డాడు. ఆయన త్వరగా కోలుకోవాలని సీనియర్ జర్నలిస్టు పీవీరావు,చిందం.రమేష్ లు ఆకాంక్షించారు. వీరి వెంట జర్నలిస్ట్ కాపర్తి వెంకటేష్, వార్డ్ మెంబెర్ తన్నీరు ప్రదీప్, ఇజ్జగిరి సంపత్ పాల్గొన్నారు.

## ఏజెన్సీ దళితుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

**ఫిబ్రవరి 2న హైదరాబాద్ సమీక్షా సమావేశం**

**ఏజెన్సీ దళితులంతా భారీగా తరలిరావాలి**

**డా, మార్షల్ దుర్గం నగేష్**

**అగ్నిధార న్యూస్ ,,(ములుగు):**



ఏజెన్సీ ప్రాంతాల్లోని షెడ్యూల్ కులాల హక్కుల సాధన కోసం జరుగుతున్న పోరాటానికి దిశానిర్దేశం చేసే సమీక్షా సమావేశాన్ని విజయవంతం చేయాలని ఏజెన్సీ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్, సమతా సైనిక దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం నగేష్ పిలుపునిచ్చారు. ఉమ్మడి అదిలాబాద్, ఖమ్మం, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల ఏజెన్సీ ప్రాంతాల నుంచి దళితులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతాల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న దళిత వర్గాలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ, వారి హక్కుల పరిరక్షణ విషయంలో సరైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు, భూహక్కులు, సంక్షేమ పథకాల అమలు అంశాల్లో జరుగుతున్న అన్యాయాలపై సమగ్ర చర్చ అవసరమని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంత దళితులను వలస వచ్చిన వారిగా చూడడం తగదని, వారు స్థానిక గ్రామీణ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వ పథకాల అమలులో వివక్ష కొనసాగుతోందని విమర్శించారు. ఫిబ్రవరి 2న హైదరాబాద్‌లోని జై భారత్ కార్యాలయంలో నిర్వహించే సమీక్షా సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ, పోరాట రూపురేఖలను నిర్ణయించనున్నట్లు వెల్లడించారు. దళిత మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, యువత, బాధిత వర్గాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని దుర్గం నగేష్ విజ్ఞప్తి చేశారు.

